తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
04 ఏప్రిల్ 2025
పేజీలు : 8
Follow :

## నేడు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా

# సన్న బియ్యం పంపిణీ

**మంథని, (జనంసాక్షి) :**
మంథని నియోజకవర్గంలో శుక్రవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించ నున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు 5 మండలకు కాటారం, మహాముత్తారం, మలహర్ రావు,మహాదేవ్ పూర్, పలిమెలకు) సంబంధించి సన్న బియ్యం కాటారం మండల కేంద్రంలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. సాయంత్రం 6 గంటలకు 4 మండలకు (మంథని, రామగిరి, ముత్తారం, కమాన్పూర్,పాలకుర్తి 4 గ్రామాలకు) సంబంధించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంథని పట్టణం లోని శివ కిరణ్ గార్డెన్స్ లో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.



# త్వరలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభం

**మాతా శిశు ఆసుపత్రికి చేరుకున్న 35 లక్షల విలువ గల పరికరాలు**

**మాతా శిశు ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,ఏప్రిల్ 03(జనంసాక్షి) :**
త్వరలోనే పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. మాత శిశు సంరక్షణ కేంద్రంలో నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు వచ్చిన పరికరాలను కలెక్టర్ పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఐఓసిఎల్ సంస్థ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) క్రింద వార్మర్స్ ,డబుల్ సర్ఫర్ ఫోటో థెరపీ, ఆటోక్లేవ్ ,సక్షన్ అపారేటస్ బబ్ల్ సి పాప్ ,వెంటిలేటర్ ఇన్ఫ్యూశాన్ పంప్ ,సిరంజ్ పంప్ పోర్టబుల్ ఎక్స్ రే వంటి పరికరాలను అందించారని కలెక్టర్ తెలిపారు.నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు అవసరమైన 35 లక్షల విలువ చేసే వివిధ వైద్య పరికరాలు మాత శిశు ఆసుపత్రికి చేరుకున్నాయని, వీటిని త్వరగా అమర్చి నవ జాత శిశు కేంద్రం ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మిగతా2లో

# పేదల ఆకలి తీర్చింది నాడు ఎన్టీఆర్ నేడు రేవంత్ రెడ్డి

- ☐ ప్రజా పాలన దరఖాస్తుల ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ☐ సన్నవడ్లకు బోనస్
- ☐ రేషన్ షాపుల్లో సన్న బియ్యం
- ☐ దేశంలోనే చారిత్రాత్మకం
- ☐ దశలవారీగా ఇచ్చిన హామీలన్నీ తీర్చుతాం
- ☐ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 03(జనంసాక్షి) :**
మండలం లోని గర్రెపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ , సుల్తానాబాద్,పాత జెండా, పరిధి లోని శాస్త్రి నగర్, సుల్తానాబాద్ పాత జెండా, శివాలయం ప్రాంతాలలో గల రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ నాడు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అధికారంలోకి వచ్చినప్పుడు రూ. 2కే కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చాడని, ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యాన్ని అందిస్తూ మరో చరిత్ర సృష్టించాడని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. సన్న బియ్యం వల్ల రాష్ట్రంలో ప్రభుత్వానికి అదనంగా 3 వేల కోట్ల రూపాయల భారం పడినప్పటికీ పేదల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతతో ప్రభుత్వం బరిస్తోందన్నారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా త్వరలోనే అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులను అందించనున్నట్టు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, కొత్త పింఛన్లు ఇవ్వకుండా ప్రజలను దగా చేసిందని అన్నారు. సన్న వడ్ల పంటలను ప్రోత్సహించేందుకు క్వింటాలకు రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించడం మిగతా2లో

# కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చల్మెడ

**వేములవాడ (జనంసాక్షి):**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గురువారం వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మర్యాదపూర్వకంగా కలిసి వేములవాడ రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో కెసిఆర్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో చల్మెడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నిర్వహణ నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ముఖ్య నేతలతో సన్నాహక సమావేశాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించి, పలు కీలక అంశాలు చర్చించారు.





# వేములవాడకు చేరుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటన భాగంగా గురువారం సాయంత్రం వేములవాడకు చేరుకన్నారు. రాజన్నను దర్శించు కునేందుకు తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ,సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబూ నాయక్,కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్,రేణికుంట్ల ప్రవీణ్ వేములవాడకు చేరుకున్నారు.వారిని వేములవాడ ఆర్డీవో ఎస్ రాజేశ్వర్, ఆలయ వినోద్ రెడ్డి ఆలయ గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కలు అందజేశారు. వీరి వెంట స్థానిక తాసిల్దార్ విజయ ప్రకాష్ ఆలయ ఏఈఓ అశోక్, జిల్లా యంత్రాంగం పాల్గొన్నారు. శుక్రవారం ఉదయము స్వామి వారిని దర్శించుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో పాల్గొంటారు.

# సన్న బియ్యం కల సాకారం

**హన్మాజీపేటలో ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు**

**రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేత చిలుక ప్రభాకర్**



**వేములవాడ గ్రామీణం (జనంసాక్షి):**
వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తుల సమక్షంలో సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంపై గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ప్రభాకర్ మాట్లాడుతూ సన్నబియ్యం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందంటూ మాట్లాడే నాయకులు గత 11 సంవత్సరాల నుండి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేక పోయారని ఏద్దెవా చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి పేదవారి ఇంట్లో సన్న బియ్యం వండాలి పేదవారి కడుపు నింపాలి ప్రతిరోజు పండగ కావాలి అనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అన్నారు. సన్న బియ్యం ఇచ్చినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మ్యాక స్రవంతి హరినందన్ రెడ్డి, గ్రామ డీలర్ రాజ్యలక్ష్మి శ్రీనివాస్ , యూత్ కాంగ్రెస్ కొమ్ము మహేందర్, మర్రిపల్లి మల్లేశం, గ్రామ ఎస్సీ అధ్యక్షులు పసుల లక్ష్మీ రాజం, విక్కుర్తి ఎల్లయ్య, చిలుక లావణ్య, కాతం శారద, ఆరెల్లి భూమయ్య, స్వామి, బాబు, మల్లికార్జున్, పున్నం శంకరవ్వ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నిరుపేదల కోసమే సన్న బియ్యం పంపిణి

### తహశీల్దార్ డి. సుజాత

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 03,(జనంసాక్షి):**
ప్రభుత్వం నిరుపేదలకు సన్నపు బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా పంపిణి చేయడం జరుగుతుందని ప్రజలందరు తమ రేషన్ షాపుల నుండి సన్న బియ్యాన్ని తీసుకోవాలని తహశీల్దార్ డి. సుజాత ఎల్లారెడ్డిపేట మండల ప్రజలకు సూచించారు. మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని తహశీల్దార్ డి. సుజాత ప్రారంభించారు. దొడ్డు బియ్యం కొంతమంది తినలేకపోతున్నామని ప్రచారం జరుగడంతో ప్రభుత్వం ప్రజల కోరికమేరకు సన్న బియ్యాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు షేక్ సాహేబ్, జల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివా స్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు చల్ల పద్మారెడ్డి, మరుపాక సత్యం, యూత్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్, ముద్రకోల సాయిప్రేమ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ కొంగరి కిష్టరెడ్డి, మార్పు మహేందర్‌రెడ్డి, ఏలూరి రాజయ్య, ల్యాగల లక్ష్మారెడ్డి, ఇల్లేందుల రాజిరెడ్డి, కొంగరి బాల్‌రెడ్డి, బాల పోచయ్య, డీలర్‌లు అందె చంద్రం, క్యారం మహేందర్‌లు పాల్గొన్నారు.

## మండల వనరుల కేంద్రానికి వాటర్ ప్యూరీఫైయర్ వితరణ..



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 03, (జనంసాక్షి):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రానికి గురువారం గొల్లపల్లి గ్రామంలోని జ్ఞానదీప్ హైస్కూల్ కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మినారాయణ వాటర్ ప్యూరిఫైయర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గాలిపెల్లి కృష్ణహరి మాట్లాడుతూ ఎంఆర్‌సి కేంద్రానికి వచ్చే వారికి వేసవి దాహాన్ని తీర్చడానికి చల్లటి నీరు అందించాలని వాటర్ ప్యూరిఫైయర్ అందించిన లక్ష్మినారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 03,(జనంసాక్షి):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం రైతన్న సాయుధ పోరాటాన్ని కొనసాగించి రజాకర్లను గడగడలాడించిన వీరుడు, తెలంగాణ ప్రాంతాన్ని పరిపాలిస్తున్న దుండగల నుంచి విముక్తి కల్పించిన మహనీయుడు దొడ్డి కొమురయ్య అన్నారు. ఆ అతని ఆశయాలను మనమందరం అనుసరించవలసిన అవసరం ఉందన్నారు. నేటి యువతకు ఒక మార్గదర్శకమని ఆయన చేసిన పోరాట ఫలితం ద్వారనే ఈనాడు తెలంగాణ ప్రజలందరూ స్వేచ్ఛ స్వతంత్రంగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, డైరెక్టర్లు మెండేటి శ్రీనివాస్ యాదవ్, చెట్పల్లి బాలయ్య, మేడిపల్లి రవీందర్, సూడిద రాజేందర్, నాయకులు చెన్నిబాబు, గంట బుచ్చగౌడ్, మల్లారెడ్డి, బండారి బాల్‌రెడ్డి, గంగయ్య, రాజు నాయక్, సతీష్, రవి, రాజయ్య మూర్తి, వెంకటేష్, ఎల్లయ్య, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## పచ్చదనంపై సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శన

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 03,(జనంసాక్షి):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని బాకూరుపల్లి తండా గ్రామంలో గురువారం తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పచ్చదనంపై కళా బృందం కళా ప్రదర్శన జరిగింది. మానవజాతి మనుగడకు మూలం చెట్లు పచ్చదమని, పచ్చదనం ఎక్కడ ఉంటుందో అక్కడ ప్రజలు సుఖ సంతోషంగా ఉంటారని శ్రీధర్‌రెడ్డి అన్నారు. చెడు గాలిని పీల్చుకొని మనకు ప్రాణ వాయువును అందించే పచ్చని చెట్లు ప్రతి ఒక్కరు ఇంటి ముందర పెంచుకోవాలని, ప్లాస్టిక్ కవర్ల వాడకం ఆరోగ్యానికి హానికరమని, బట్ట సంచులు వాడుకొని ప్లాస్టిక్ మహమ్మారిని మన సిరిసిల్లా జిల్లా నుండి తరిమి కొట్టాలన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛత పాటించి ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్లాస్లిక్ నిషేదం పచ్చదనం స్వచ్ఛ ధనం పై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో సాంస్కృతిక సారథి టీమ్ లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిల్ల పర్శరాములు, వంతడుపుల గణేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## త్వరలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభం

ప్రసవాల సంఖ్య పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలో శానిటేషన్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పిల్లల వైద్య నిపుణులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చింది

### నాడు ఎన్టీఆర్..నేడు రేవంత్ రెడ్డి

జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గంలో అత్యధికంగా సన్న వడ్లను పండిస్తున్నారని తెలిపారు. దశలవారీగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు, రూ. 500 కే గ్యాస్, సన్న బియ్యం పంపిణీ, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల వంటి స్కీములను అమలు చేస్తున్నామని చెప్పారు. గర్రెపల్లి గ్రామంలో రూ. 10 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. శాస్త్రి నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. స్థానిక ప్రజల కోరిక మేరకు వారి కాలనీకి వెళ్లేందుకు ఉన్న రహదారి అసౌకర్యాన్ని తొలగించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ సర్పంచ్ సాయిరి పద్మ, సింగిల్ విండో మాజీ చైర్మన్ జానీ, మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రావు, తహసీల్దార్ రామ్ చంద్రరావు, ఎంపీడీవో దివ్యదర్శనరావు ఆర్ ఐ వినోద్, సుకుమార్,కాంగ్రెస్ నాయకులు చిలుక సతీష్, దన్ నాయక్ శ్రీనివాసరావు, దాసరి సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, బండ గోపాల్, పొన్నం చంద్రయ్య గౌడ్, అధికారులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు అరెస్ట్



**యైటీంక్లయిన్ కాలనీ ఏప్రిల్ 03 (జనంసాక్షి) :**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ఉద్యమంలో పాల్గొంటారనే నేపంతో బీజేపీ నాయకులను ఖని టూటౌన్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. గురువారం సీఐ ప్రసాద్‌రావు సూచనల మేరకు బీజేపీ నాయకులు ఆకుల శశికుమార్, అయిలవేని అనిల్ కుమార్‌లను ఆదుపులోకి తీసుకుని స్టేషన్‌కి తరలించారు. ఆనంతరం సాయంత్రం స్వంత పూచీకత్తుపై వారిని వదిలిపెట్టారు.

## తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులకు సాదర ఆహ్వానం

**వేములవాడ (జనంసాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా లో పర్యటన నేపథ్యంలో వేములవాడ రాజన్న ను దర్శించుకునేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబూ నాయక్ ,కొంకటి లక్ష్మీనారాయణ,జిల్లా శంకర్,రేణికుంట్ల ప్రవీణ్,లకు ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి, ఆర్డీవో ఎస్ రాజేశ్వర్ లు ఆలయ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కలు అందించి స్వాగతించారు. వీరి వెంట స్థానిక తాసిల్దార్ విజయ ప్రకాష్ ,ఆలయ ఏ ఈ ఓ అశోక్ జిల్లా యంత్రాంగం ఉన్నారు.



# సన్న బియ్యం పంపిణీలో కేంద్ర రాష్ట్ర వాటాల పంపిణీ పై ప్రకటన చేయాలి

- కాలువ చివరి భూములకు సాగు నీరు అందించే బాధ్యత ఎమ్మెల్యేదే
- కాంగ్రెస్పై 16 నెలల్లోనే తీవ్ర వ్యతిరేకత. పథకాలు కేంద్రానివి
- సోకులు మాత్రం రాష్ట్రానివి. రేషన్ షాపుల వద్ద మోడీ ఫోటో ఏర్పాటు చేయాలి
- లేకుంటే బిజెపి కార్యకర్తలే ఏర్పాటు చేస్తారు
- ఇచ్చిన హామీలను నెరవేర్చక అప్పుల పాలు చేస్తున్న రేవంత్ సర్కార్
- గచ్చిబౌలా 400 ఎకరాలపై హైకోర్టు స్టే
- విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ధ్వజ



**సుల్తానాబాద్,ఏప్రిల్ 03(జనంసాక్షి) :** ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 16 నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, కాలువ చివరి భూములకు సాగునీరు అందించకపోతే మేమే రంగంలోకి దిగుతామని సన్న బియ్యానికి ఎన్ని నిధులు ఇస్తున్నారో రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ధ్వజమెత్తారు. గురువారం పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాల బి ఆర్ఎస్ కు 10 సంవత్సరాలలో వ్యతిరేకత వస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని మండిపడ్డారు. కేంద్రం నుండి అన్ని సంక్షేమ పథకాలకు నిధులు వస్తున్న సొమ్మొకడిది సోకొకడిది అన్న చందనంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. నడిచే రహదారి మొదలుకొని పింఛన్ బియ్యం పంపిణీ స్మశాన వాటికల నిర్మాణం ఉపాధి హామీ రైతు భవనాలు 13, 14 ఫైనాన్స్ నిధులు ఇంకా అనేక సంక్షేమ పథకాలకు మోడీ అనేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్న కనీసం మోడీ పేరు కూడా ఎత్తకపోవడం సమంజసం కాదన్నారు. ఇచ్చే సన్న బియ్యం రేషన్ షాప్ ల వద్ద మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని, లేదంటే బిజెపి కార్యకర్తలే ఏర్పాటు చేస్తారని హెచ్చరించారు. అధికారంలోకి రాకముందు రేవంత్ రెడ్డి దాదాపు 400 గ్యారంటీ పథకాలు హామీ ఇచ్చి దొడ్డిదారిన అధికారంలోకి వచ్చి, రాష్ట్రాన్ని అప్పుల మయంగా మారుస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పనున్నారని స్పష్టం చేశారు. డి 83 డి 8 6 కాల్వల ద్వారా సాగునీరు అందించాల్సిన బాధ్యత పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు దేనని స్పష్టం చేశారు. డి 83 కాలువ ద్వారా కాల్వ చివరి భూములకు గుంట భూమి కూడా ఎండనివ్వనని ప్రగల్బాలు పలికిన ఎమ్మెల్యే విజయరమణారావు కిష్టంపేట్ గ్రామాల వరకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాలువ నీటి కోసం కాంగ్రెస్ మెడలు వంచి సాగునీరు తీసుకుపోయే విధంగా బిజెపి ప్రణాళికలు సిద్ధం చేస్తుందని రైతులకు బిజెపి పార్టీ అండగా నిలుస్తుందని సంజీవరెడ్డి అన్నారు. ఇప్పటికే హుస్సేన్ మియా వాగు ఎండిపోవడంతో సాగునీటితో పాటు తాగునీరు కూడా ఇబ్బంది అవుతుందని ఎద్దేవా వేశారు. రైతు నాయకునిగా చలామణి అవుతున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చాలని లేకపోతే ఉద్యమాలు చేస్తామని సంజీవరెడ్డి హెచ్చరించారు. సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని సీఎం రేవంత్ రెడ్డి విక్రయించుటకు పూనుకుంటే,హైకోర్టు షాక్ ఇచ్చిందని. స్టే ఆర్డర్ తో విద్యార్థుల బిజెపి నాయకుల ఆందోళనలకు మద్దతు దొరికిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రాక్షస పాలన కొనసాగిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వ పథకం తప్పదని కర్ర సంజీవరెడ్డి హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి సౌధరి మహేందర్ యాదవ్, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, నాగుల మల్యాల తిరుపతి, ఎల్లంకి రాజన్న. అన్వేష్, శంకర్, కందునూరి తిరుపతి, గుడ్ల వెంకటేష్, శంకరయ్య, భూసారపు సంపత్, నాగేశ్వర్, ఎనగందుల సతీష్, బుర్ర సతీష్ గౌడ్, పల్లె తిరుపతి, వలస సాయి కిరణ్, శేఖర్ మాస్టర్, కామణి రాజేంద్రప్రసాద్, దాసరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.నేడు గోదావరిఖనిలో కార్యకర్తల సమావేశం. గోదావరిఖనిలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేసినట్లు ఈ కార్యక్రమానికి గుద్దుల రామకృష్ణారెడ్డి తో పాటు రఘునందన్ రావు తదితర రాష్ట్ర నేతలు హాజరు కానున్నారని ఈ కార్యక్రమాన్ని కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కర్రే సంజీవరెడ్డి పిలుపునిచ్చారు.

# స్టేషన్ వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి

### పెద్దపల్లి డీసీపీ కరుణాకర్

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ పోలీసు సిబ్బందికి సూచించారు. గురువారం ఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ గోదావరిఖని ఏసీపీ మడత రమేష్తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్లోని చూట్టు పరిసరాలు, వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. ఆనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి ఫిర్యాదుల వివరాలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలన్నారు. చట్ట పరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితిగతులను సంబంధిత సిఐ ప్రసాద్ రావుని అడిగి తెలుసుకోవడంతోపాటు స్టేషన్వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతోపాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



# వకీల్పల్లి గనిలో వెంటిలేషన్ మెరుగుపరచాలి

### ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్

**యైటీంక్లయిన్ కాలనీ ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** ఆర్జీ-2 ఏరియా వీకేపీ గనిలోని కంటిన్యూస్ మైనర్ ప్యానల్ నందు వెంటిలేషన్ సరిగా లేక కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే యుద్ధ ప్రాతిపదికన వెంటిలేషన్ సమస్యను పరిష్కరించాలని ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గురువారం వకీల్పల్లి గనిని సందర్శించి అక్కడి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మేనేజర్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్పత్తికి 100శాతం ఐఎన్టియుసి పక్షాన మేము సహకరించామని, కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కూడా యాజమాన్యం చొరవ చూపాలని ఆయన కోరారు. ప్రమోషన్ పొందిన కార్మికులకు ఎలాంటి కొర్రీలు పెట్టకుండా వెంటనే ప్రమోషన్ లెటర్స్ ను అందజేయాలని కోరారు. కార్మికులందరికీ ఎల్ఈడీ లైట్లు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు.



కార్మికుల సంక్షేమ అవసరాల నిమిత్తం ఫ్రీ షిఫ్ట్ కార్మికులకు వెల్ఫేర్ సెక్షన్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఫ్రీ షిఫ్ట్ కార్మికులు అండర్ గ్రౌండ్ లోకి దిగేటప్పుడు చైర్ లిఫ్ట్ పూర్తిస్థాయిలో నడిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన డిన్నర్ షెడ్ పనులను పూర్తి చేసి, వినియోగంలోకి తేవాలన్నారు. కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉండటం వలన లాకర్లను సరిపడా ఉండేట్టు చూసి, అట్టి ప్రదేశంలో లైటింగ్ను ఏర్పాటు చేయాలన్నారు. కార్మికుల రక్షణను దృష్టిలో పెట్టుకొని బూట్లను, హ్యాండ్ గ్లౌజులను సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. కొత్తగా వచ్చిన కార్మికులకు యూనిఫామ్తోపాటు తదితర వస్తువులను స్టోర్లో అందుబాటులో ఉంచాలన్నారు. టెక్నీషియన్లకు సరిపడా గదుల, బాత్రూంల, నాణ్యమైన టూల్స్ సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్మికుల వినియోగిస్తున్న బాత్రూములు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంగర రవీందర్, తోకల సమ్మయ్య, బర్ల రవీందర్, లీలా శంకర్ అంజయ్య, రామచంద్రారెడ్డి, వికాస్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై వెళ్లుతున్న అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

**యైటీంక్లయిన్ కాలనీ ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-3 ఓసీపీ-1 గనిలో పనిచేస్తు పదోన్నతిపై బదిలీ అవుతున్న అధికారులను గురువారం ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఓసీపీ-1 సైట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రాజెక్టు అధికారి జీ. రాజశేఖర్ హాజరై అధికారులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేసి మాట్లాడారు. ఓసీపీ-3 పీఓగా వెళ్లుతున్న ఉదయ్ హరిజన్, కోయగూడెం ఓసి-2 మేనేజరుగా గని రక్షణాధికారి పేరాల శ్రీనివాసరావు, పదోన్నతిపై బదిలీ అవుతున్న సందర్భంగా గని ఉద్యోగులు ఆత్మీయ సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. అలాగే గని మేనేజరుగా ఆర్జీ-1 జీడీకే-1 ఇంక్లైన్ బావి నుండి బదిలీపై ఓసీపీ-1 కి వచ్చిన దురిశెట్టి రమేష్ని పూలబొకేతో స్వాగతం పలికారు. నూతన మేనేజరుగా బాధ్యతలు చేపట్టిన గత అధికారులకు సహకరించి పేరు తెచ్చి వార్షిక లక్ష్యాన్ని రక్షణతో సాధించుటకు అందరూ సహకరించాలని కోరారు. గని ప్రాజెక్ట్ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ రక్షతో పనిచేస్తూ ఎస్ఓపిల ప్రకారంగా నడుచుకుంటూ ఎప్పటిలాగానే నూతన మేనేజర్ సహకరించి ఉత్పత్తికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అధికారుల సంఘం ప్రతినిధి ఎల్. వినాయక్, సంక్షేమ అధికారి సాయికృష్ణ, ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, గుర్తింపు, ప్రాతినిద్య సంఘం ఫిట్ కార్యదర్శులు వెంకట్ స్వామి గౌడ్, దుగ్యాల తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.





## తండాలో సన్న బియ్యం పంపిణీ షురూ..

### చెక్కులు పంపిణీ చేసిన నాయకులు

పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 03 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండలంలోని విట్టల్ వాడి తండాలో గురువారం సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ప్రారంభించారు. తదనంతరం లింగంపల్లి గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామప్ప పటేల్, మల్లప్ప పటేల్, సంజీవ్, మాజీ సర్పంచ్ జాగోర్, మస్నాజీ, పిరాజి, ఉత్తంరావు, తదితరులు ఉన్నారు.

## బీసీ బిల్లు పేరుతో వెనుకబడిన తరగతి ప్రజలను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 03 (జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ పెంచుతున్నామంటూ ప్రగల్భాలు పలికి , చట్టసభలో 42 శాతం బీసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్లు కల్పిస్తామని బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందని, అయితే ఈ బిల్లు ప్రవేశపెట్టిన విధానమే ఒక మోసపూరిత చర్య అని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ , బీజేపీ నాయకులు పెంట శ్రీనివాస్ తెలిపారు. గురువారం రోజున కరీంనగర్లో వారు మాట్లాడుతూ... బీసీలను అనాదికాలం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూనే వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ అని చెప్పి ఇప్పటివరకు ఉన్న కులాలతో పాటు అదనంగా కొత్త కులాలను చేర్చి జనాభా దామాషా పద్ధతిలో కాకుండా అశాస్త్రీయంగా బీసీలలోని వివిధ గ్రూపులను విభజించి అందులో వివిధ కులాలను చేర్చడమే కాకుండా, బీసీలను మోసం చేసే చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. భారత రాజ్యాంగం ప్రకారం ఈ దేశంలో వెనుకబడిన తరగతులు అంటే ఈ దేశంలో ఉన్న వెనుకబడిన కులాలు మాత్రమేనని అయితే ఎక్కడ కూడా మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని భారత రాజ్యాంగం ద్వారా వివిధ న్యాయస్థానాలలో తీర్పులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచుతున్నా మని చెప్పునే బీసీ కులాలలో బీసీ (ఇ )పేరుతో ఒక కొత్త గ్రూపును చేర్చి దాన్లో మత ప్రాతిపదికన ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం చూస్తుంటే గతంలో ఉన్న బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన శాతాన్ని తగ్గించడమేనన్నారు. ముస్లింలకు కేటాయించిన 10 శాతం బీసీ రిజర్వేషన్ తీసేస్తే బీసీలకు మిగిలేది కేవలం 32 శాతం మాత్రమేనని , గతంలో 29% లో నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్ పేరుతో బీసీ రిజర్వేషన్ మింగి వేయడం చూసామని, అది సరిపోదన్నట్టుగా మళ్లీ ఇంకొక ఆరు శాతం కలిపి మొత్తం 10% బీసీఈ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వడం ఇది పూర్తిగా వెనుకబడిన కులాలను, తరగతులను మోసం చేస్తూ, వారికి తీవ్ర అన్యాయం చేయడమేనన్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు పక్కకు పెట్టి జనాభా దామాషా ప్రకారం బీసీలకు దక్కాల్సిన బీసీ రిజర్వేషన్లను పెంచాలని, వెంటనే రాష్ట్ర చట్టసభల్లోనే నిర్ణయం తీసుకోవాలని, బీసీ రిజర్వేషన్ల పెంపుతో కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదని, అది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాల్సిన చర్య అని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ముస్లిం మత ప్రాతిపదికన కేటాయించిన బీసీఈ 10 శాతం రిజర్వేషన్ తొలగించి, కేవలం బీసీలకు మాత్రమే రిజర్వేషన్లు జనాభా దామాషా పద్ధతిలో పెంచాలని ఎన్నం ప్రకాష్ , పెంట శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు.



## అధైర్యపడకండి..ఆదుకుంటాం

### బోయినిపల్లిలో షాట్ సర్క్యూట్ తో దగ్ధమైన పూరి గుడిసె

### పరామర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

బోయిన్ పల్లి ఏప్రిల్ 03 (జనం సాక్షి) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో టేకు శంకరయ్య పద్మ దంపతులకు చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు గురువారం ఉదయం దగ్ధం కాగా, వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరామర్శించారు. షార్టు సర్క్యూట్ వల్ల పూరిగుడిసె మొత్తం అంటుకుని ఇంట్లో ఉన్న వస్తువులు, బీరువాలో దాచుకున్న నగదు తో పాటు ఆభరణాలు, దుస్తులు దగ్ధమయ్యాయని తమ గోడును బాధితులు ఎమ్మెల్యే, కలెక్టర్ కు వివరించారు. తక్షణ సహాయంగా 50 వేల రూపాయలను అందజేస్తామని ఎమ్మెల్యే, కలెక్టర్ హామీ ఇచ్చారు.

### అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులకు జోనల్ స్థాయి

## ఇన్ఫర్మేటిక్స్ ఒలంపియాడ్లో బంగారు పతకం



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 03 (జనంసాక్షి) : నేటి పోటీ ప్రపంచంలో కృత్రిమ మేధస్సు మెషిన్ లర్నింగ్కు చాలా క్రేజ్ ఉందని ఈ విషయాలను నేర్చుకునే వారికి చాలా ఉద్యోగాల అవకాశాలు ఉంటాయని సమాజంలో ఉన్నత స్థానంలో ఉండేందుకు ఉపకరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులు జోనల్ స్థాయి ఇన్ఫర్మేటిక్స్ ఒలంపియాడ్ లో బంగారు, రజత పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇన్ఫర్మేటిక్స్ అంశానికి చాలా ప్రాముఖ్యత ఉన్నదని ఈ ప్రక్రియ ద్వారా విషయాలను చాలా సృజనాత్మకంగా ఆమోదయోగ్యంగా విశ్లేషించవచ్చని నిర్ణయాలు చాలా ఉత్తమంగా తీసుకునే వారికి చాలా ఉపయోగపడుతుందని వారు తెలిపారు. విద్యార్థులకు ప్రాథమిక దశనుండే కృత్రిమ మేధస్సు గురించి తెలియపర్చడమే కాకుండా దృశ్య మాలికల ద్వారా మరింత చక్కగా వర్ణిస్తు ప్రతి విద్యార్థి ఈ విషయం పట్ల ప్రత్యేక దృష్టి సాధించి ముందంజలో నిలవాలని కోరారు.ఇటీవల కాలంలో విద్యార్థులకు నిర్వహించినటుంటి జోనల్ స్థాయి ఇన్ఫర్మేటిక్స్ ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంట' ఇ. లిఖిత్ కుమార్ 8వ తరగతి రజత పతకం, ఇ. సుహాన్ 8వ తరగతి బంగారు పతకం సాధించారని హర్షం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ప్రదర్శనలు కనబర్చడమే కాకుండా బంగారు, రజత పతకాలను సాధించడం, రాబోయేకాలంలో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. విజేతలుగా నిల్చిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి శుభాకంక్షలను తెలియజేశారు. ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన..

## హెచ్సీయు భూముల వేలంపాటను నిలిపివేయాలి: సుభాష్

పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 03 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ చౌరస్తాలో గురువారం బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సుభాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్సీయూ భూమిలో జెసిబి లతో చెట్లను తొలగించడానికి ఆపివేయాలని, యూనివర్సిటీ భూములను ఆక్రమించుకోవడం అన్యాయమని, రాష్ట్ర ప్రభుత్వం వేలంపాటను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హటావో హెచ్సీయూ బచావో, కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. విద్యార్థులతో పెట్టుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పదాధికారులు, నాయకులు, బీజేపీ నాయకులు, తదితరులు ఉన్నారు.



# పేదలకు సన్నబియ్యం అందించడం ప్రజా ప్రభుత్వం వల్లనే సాధ్యమైంది

- సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**బోయినిపల్లి, 03 ఏప్రిల్ (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండల కేంద్రంలో గురువారం రోజున చౌకధర దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలకు సన్నబియ్యం అందించే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని, పేద ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గత ప్రభుత్వం ఏనాడూ ఈ సన్నబియ్యం పేదలకు పంపిణీ చేయాలి అనే విషయం ఆలోచించలేదని. ఈ సన్నబియ్యం సామాన్య ప్రజలకు కూడా అందించాలి, సామాన్యులు ఆరోగ్యంగా, ఆత్మగౌరవంతో, ఆత్మస్థైర్యం తో బ్రతకాలని ఆలోచించి, సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో ప్రజా ప్రభుత్వ హయాంలో ఉగాది రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో ఈ ప్రభుత్వం కొలువుదీరిందని, దేశంలో ఉన్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఇలాంటి పథకం ఎక్కడా లేదని అన్నారు. గత పది సంవత్సరాలు పాలించిన పాలకులు ఈ రాష్ట్రాన్ని దివాలా తీయించి, ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలోకి నెట్టివేసారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో ఒక్కో ఇంటికి సగటున 500 నుండి 1000 రూపాయల వరకు కరెంట్ బిల్లు కట్టేవారని, ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా 200 యూనిట్ల వరకు గృహ అవసరాల కోసం ఫ్రీ కరెంట్ ను అందిస్తుందని పేర్కొన్నారు. 500 వందల రూపాయలకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రుణమాఫీ చేసిన ఘనత మన ప్రభుత్వానిది మాత్రమే అని వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడం గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు. ఈ బియ్యం పోర్టిఫైడ్ అయి ఉంటాయని, ఎనీమియా నియంత్రణతో పాటు బలహీనంగా ఉన్న మహిళలు, చిన్నపిల్లలకు ఇది బాగా ఉపయోగపడుతుంది అన్నారు. రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా రెవెన్యూ, పౌరసరఫరాలు, పోలీస్ అధికారుల మీద బాధ్యత పెరుగుతుందని కలెక్టర్ గుర్తుచేశారు. సన్నబియ్యంకు మార్కెట్లో డిమాండ్ ఎక్కువ ఉంటుంది కాబట్టి, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అక్రమ రవాణా ఎవరైనా చేస్తే వాటిని పసిగట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. లబ్ధిదారులకు మాత్రమే బియ్యం పంపిణీ చేయాలని రేషన్ డీలర్లను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం లబ్దిదారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా సన్నబియ్యం పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించే మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా పౌరసరఫరాల అధికారి వసంతలక్ష్మి, తహశీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీవో జయశీల, ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ , సింగిల్ విండో చైర్మన్ జోగినపల్లి వెంకట రామారావు, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ప్రజల తదితరులు పాల్గొన్నారు.

# అందరం కలిసి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

- డిసిసి ప్రధాన కార్యదర్శి తిమ్మాపూర్ మండల కోఆర్డినేటర్ సిరాజ్ హుస్సేన్
- తిమ్మాపూర్ మండలంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అందరం కలిసి పరిరక్షించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ను తిప్పి కొట్టాలని డిసిసి ప్రధాన కార్యదర్శి, జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల్ కోఆర్డినేటర్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ఇందుకు నడుం బిగించాలని, భారత రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న బిజెపి నేతలకు తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలం జుగుండ్ల, రామ్ హనుమాన్, వచ్చునూరు గ్రామాల్లో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సిరాజ్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి గడపగడపకు, ప్రతి ఇంటింటా వెళ్లి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అవగాహన కల్పించారు. జాతిపిత మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల ఏర్పాటు చేస్తున్న సమావేశాల్లో సిరాజ్ హుస్సేన్ మాట్లాడుతూ. భారతదేశానికి స్వతంత్రం తెచ్చిపెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ పట్ల బీజేపీ నేతలు చులకనగా మాట్లాడడం దారుణమని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామనే అహంకారంతో బిజెపి నేతలు విర్రవీగుతున్నారని మండిపడ్డారు. గాంధీజీ పట్ల కేంద్ర హోం మంత్రి అమిత్ షా చులకనగా మాట్లాడడం భావ్యం కాదని, ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కేంద్రంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని సవరిస్తామని బిజెపి నేతలు ప్రజల్లో ఒక అభద్రత భావం కల్పించారని పేర్కొ న్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని నీరుగారిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వ పెద్దలు కుట్రలు పన్నుతున్నారని, ప్రజలంతా కలిసికట్టుగా వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభ్యున్నతి కోసం తయారుచేసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ప్రజలంతా ఈ కుట్రలను గమనించి తిప్పి కొట్టాలని కోరారు. ఏఐసిసి ఆదేశాల మేరకే రాజ్యాంగ పరిరక్షణ కోసం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ద్వారా గ్రామ గ్రామాన పాదయాత్ర నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ మేల్కొనే లాగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీ, పేదల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధ గోని లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం



**కమ్మర్పల్లి 03ఏప్రిల్ (జనంసాక్షి) :** ఉపాధి హామీ కూలీలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని మానుకోవాలి అనీ మాస్ లైన్ ప్రజా పంత జిల్లా నాయకులు సార సురేష్ అన్నారు. గురువారం రోజున మండలంలో నాగపూర్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల వద్దకు వెళ్లి వారితో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా సార సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము తమ ప్రభుత్వం కోసం స్వార్థపూరితమైన నిర్ణయాలు తీసుకుంటుంది తప్ప దేశ ప్రజల కోసం కాదని విమర్శించారు. బడ్జెట్లో ఉపాధి హామీ కూలీలకు కేటాయించా ల్సిన వాటా కేటాయించకుండా అన్యాయం చేసిందని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి కూలీలు 30 రూపాయల అదనం వేతనం కలిపి ఇవ్వాలని కోరగా కేవలం ఏడు రూపాయలు మాత్రమే పెంచడం సరికాదు అన్నారు. ఢిల్లీ సరిహద్దు రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కావాలని ఎమెస్పి ప్రకటిం చాలని నిరసన తెలుపుతున్న రైతుల పైన రైతు నాయకుల పైన అనేక కుట్రలు కేసులు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు తక్షణమే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాల పైన నిరంతర పోరాటం చేస్తూనే ఉంటామని తెలిపారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు



**తంగళ్ళపల్లి ఏప్రిల్ 03(జనంసాక్షి) :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కురుమ సంఘం అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూస్వాములు, దొరల అరాచకాల నుండి ప్రజలను విముక్తి చేసేందుకు వీరోచితమైన పోరాటం చేసిన మహెూన్నత వీరుడు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఆయన సాధారణ గొర్రెల పెంపక దారుల కుటుంబంలో జన్మించినప్పటికీ దొరల, భూస్వాముల అరాచకాలను తట్టుకోలేక యువతి,యువకులను ఏకం చేసి వారి ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. వేట్టి చాకిరి,దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టుకొని దొరల ఆగడాలను అరికట్టించడంలో ముందు వరుసలో ఉండి పోరాటం చేసిన వీరుడు అని తెలిపారు. దొరల అనుచిత పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచి నిర్మూలించగలిగిన మహా వ్యక్తి దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలు,భూస్వాములు తుపాకి తూటాలకు బలైన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ దేవయ్య, ఎగుర్ల ప్రశాంత్, ఏగుర్ల కనకరాజు, దొందడి రమేష్, ఒగ్గు ప్రసాద్, పెద్ద కురుమ బీరయ్య, బోడ పట్ల రమేష్, ఏగుర్ల నాగరాజు, పెంటల శ్రీకాంత్, నరేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇంటికి సన్న బియ్యం పంపిణీ



**కథలాపూర్ ఏప్రిల్ 3, (జనంసాక్షి) :** కథలాపూర్ మండల కేంద్రంలో పెగ్గర్ల, అంబారి పేట, దుంపేట, పలు గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సన్న బియ్యం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు రేషన్ దుకాణంలో సన్నబియ్యం కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతి నాగరాజు, ఎండి అజీమ్, తీగల నరేష్ రెడ్డి, శ్రీరాములు రవి,రాజిరెడ్డి ఎండి అజీమ్ ఘనంగా ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుంద్ర లవ కుమార్, కారపు గంగాధర్, బాలు,గణేష్, గంగారం, రాజేందర్, బుర్రన్న, సాయి, బాలయ్య, గంగాధర్, లతో పాటు మహిళలు కూడా పాల్గొనడం జరిగింది.

# జలాల్పూర్ గ్రామ మాజీ ఎంపిటిసి భర్త మృతి



**నాగిరెడ్డిపేట,ఏప్రిల్ 3 (జనంసాక్షి) :**మండలంలోని జలాల్పూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ బేగరి విమలమ్మ భర్త బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. గ్రామంలో మండలంలో అందరితో కలివిడిగా ఉండే బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో పలువురు తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్ల మడుగు సురేందర్ జలార్పూర్ గ్రామానికి చేరుకొని మృతుడు లస్మయ్య పార్థిక దేహానికి పూలమాలలు వేసి తీవ్ర దిగ్భ్రాంతికి గురి అయ్యారు. ఆయన తోటి మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు మంచి వ్యక్తిని కోల్పోయామని దిగ్భ్రాంతికి గురయ్యారు. మాజీ ఎమ్మెల్యే వెంటా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,నాయకులు దుర్గారెడ్డి, మోతే శ్రీనివాస్,ధారబోయిన కృష్ణ,ఫరీద్,బాబురావు శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.




# హరిపురంలో ఉచిత వైద్య శిబిరం



**ముత్తారం, ఏప్రిల్ 03(జనంసాక్షి) :** గ్రామ ప్రజలు అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని హరిపురం మాజీ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు అన్నారు. గురువారం రోజున ముత్తారం మండలం హరిపురం గ్రామంలో సన్ రైజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కలసి ప్రారంభించారు. ఈ శిబిరంలో సన్ రైజ్ హాస్పిటల్ ఎండి డాక్టర్ మౌనిక ప్రజలకు బిపి, షుగర్ తోపాటు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వాటికీ సంబంధించిన మందులను ఉచితంగా పంపించేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ.. మొత్తం 100 గ్రామ ప్రజలు వైద్య సేవలు పొందారని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు సహకరించిన మాజీ సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సేల్ మండల అధ్యక్షుడు ఎస్ కే వాజీద్ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనుముల రాజేందర్, బియ్యాని శివ, గ్రామ ఆర్ఎంపి అలువోజు రవీందర్ తోపాటు సన్ రైజ్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- గర్భిణీ స్త్రీల వివరాలను పకడ్బందీగా ట్రాకింగ్ చేయాలి
- ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి
- అంతర్గాంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**గోదావరిఖని, (జనంసాక్షి) :** మండలంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటించారు. అంతర్గం మండల రెవెన్యూ అధికారి కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆఫ్ లైన్ దరఖాస్తులను స్వీకరించాలని,వాటిని ఆన్‌లైన్‌లో పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి లేబర్ సంఖ్య పెంచాలని, కార్మికులకు ఉపాధి హామీ కూలీ వేతనాలు ఎటువంటి ఆలస్యం లేకుండా జమ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పై అధిక దృష్టి సాధించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీల వివరాలు ట్రాకింగ్ పకడ్బందీగా జరగాలని అన్నారు. 102 వాహనాలు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం గర్భిణీ స్త్రీలను చెకింగ్ కు తీసుకొని రావాలని అన్నారు. దయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ఉచిత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఔట్ పేషెంట్ సేవలు మరింత మెరుగయ్యేలా చూడాలని అన్నారు. ఆసుపత్రిలో మెడిసిన్ రీజిస్టర్ పక్కాగా మెయింటేన్ చేయాలని, వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ఎన్.సి.డి నిర్ధారణ సర్వే సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలు ఉండే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. తెలుగు ఆంగ్లం, చదవడం, రాయడం తప్పని సరిగా రావాలని, చిన్న చిన్న గణిత లెక్కలు చేయాలని, ఆ దిశగా నూతన రీతిలో విద్యార్థులకు బోధన జరగాలని అన్నారు. మండలి రెవెన్యూ అధికారి కార్యాలయంలో రికార్డుల నిర్వహణ కట్టుదిట్టం చేయాలని అన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపిడిఓ వేణు మాధవ్, వైద్యాధికారి డాక్టర్ ఉదయ కిరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలకు ఏర్పాటు చేయించండి

- మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ, ఈఈకి వినతీ



**గోదావరిఖని, (జనంసాక్షి) :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చేపడుతున్న మహనీయుల జయంతోత్సవాలను విజయవంతం చేయవలసిందిగా ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేశారు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లోని గోదావరిఖని పట్టణంలో ఏప్రిల్ 5న దివంగత భారత మాజీ ఉప ప్రధాని, జీవన్‌రామ్ జయంతి, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిబాపూలే జయంతి, ఏప్రిల్ 14న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆకారంతో ఘనంగా నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ మేరకు మూడు విగ్రహాల వద్ద రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని కార్యక్రమాల నిర్వహణ కోసం గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, జిల్లా కో-కన్వీనర్ ఆకునూరి బాల అంకుస్, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సమ్మయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ ఎక్కిరాల రమేష్,,సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏఎల్‌పి పిట్ సెక్రటరీ మహంకాళి శంకర్, దయాల్‌శర్మ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డులనుతనిఖీ చేసిన ఎంపివో



**ముత్తారం ఏప్రిల్ 03(జనంసాక్షి ) :** ముత్తారం మండలం హరిపురం గ్రామపంచాయతీ రికార్డులను గురువారం రోజున మండల పంచాయతీ అధికారి గోవర్ధన్ తనిఖీ చేశారు. ప్రస్తుత గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కడ కూడా నీటి ఏద్దటి లేకుండా తగిన చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి నవ్య కు సూచించారు. అదే విధంగా గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం, మురికి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ వేసి అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతి వార్డ్ ను శుభ్ర పరచడానికి అవసరమైన చర్యలు తీసుకోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసకోవాలన్నారు. గ్రామపంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

# ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నీక్షయ్ పోషణ పథకం







**జమ్మికుంట/ఇల్లందకుంట, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా క్షయ నియంత్రణ సంస్థ, జమ్మికుంట టిబి యూనిట్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో టిబి మందులు వాడుతున్న వారికినీ నీక్షయ్ పోషణ యోజన పథకం లో భాగంగా పోషకాహారం నిమిత్తం నెలకు రూ 1000 అందించడం జరుగుతుందని డాక్టర్ తులసి దాస్ అన్నారు. వీటితో పాటు అదనంగా ఈ నెల (న్యూట్రీషన్ కిట్) నిత్యావసర సరు కులు అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే సరిఅయిన టిబి మందులు పూర్తిగా 6 నెలల కోర్సు వాడితే టిబి వ్యాది పూర్తిగా నయం అవుతుందని, ప్రభుత్వం అందించే ఉచిత మందులతో పాటు నెలకు రూ 1000, న్యుట్రిషన్ కిట్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసీదాస్‌తో పాటు డాక్టర్ కళ్యాణ్, సిహెచ్ఓ శ్యామల ,సూపర్వైజర్ శ్రీనివాస్, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి, స్టాఫ్ నర్స్ మానస, ఎన్జీవో తిరుపతిలు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ



**ముస్తాబాద్ ఏప్రిల్ 03 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ముందు తెలంగాణ సాయుధ పోరాటతోలి అమరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా మండల యాదవ కురుమ సంఘం. అధ్యక్షులు రాగం నాగరాజు ఆధ్వర్యంలో ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాసిల్దార్ ఆర్ సురేష్ రజాకార్లను తరిమికొట్టిన దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి ఉద్యమాన్ని చేపట్టిన ఏకైక వ్యక్తి దొడ్డి కొమరయ్య. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బడుగు బలహీన వర్గాలకు భూమి హక్కు కల్పించాలని పోరాడిన వ్యక్తి తన చేసినటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుగు కనకయ్య, గుల్ల సంఘం జిల్లా అధ్యక్షులు మిరియాల భాస్కర్, మల్లేశం, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోని గోపి, ఏళ్ల బాల్ రెడ్డి ,పార్లమెంట్ కోకన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి, బైతి నవీన్, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, డాక్టర్ రాజారాం, మెరుగు అంజ గౌడ్, ఎస్సై గణేష్, ఎంపీడీవో బీర్ల బీరయ్య, చెవుల మల్లేష్ యాదవ్, కోడే రాజు, శీల ప్రశాంతు, తాడేపు ఎల్లం, కురుమ యాదవ సంఘం కుల బాంధవులు పాల్గొన్నారు.

# బర్దిపూర్‌లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బోధన్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** బోధన్ మండలం బర్దిపూర్ గ్రామంలో గురువారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. రైతుల కోసం కోట్లాది రూపాయలతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతు భరోసా రైతు బీమా వంటి పథకాలతో పాటు సబ్సిడీపై పనిముట్లను సైతం అందించడం జరుగుతుందన్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్న తరుణంలో ఐకెపి ఆధ్వర్యంలో మహిళలచే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యంకు 2320 రూపాయలు, సాధారణ రకంకు 2300 రూపాయలు అందిస్తుందని అందువల్ల రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరను పొందాలని గంగాశంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం వినోద్, సీసీ సురేందర్ గౌడ్, సిఎ సునీత, గ్రామ సంఘం అధ్యక్షురాలు సరళ, బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు ముత్త రాములు, పిల్లి నారాయణ, నరేందర్, సైదులు, శీనుతో పాటు పెంటాకలాన్ సహకార సంఘం చైర్మన్ దొనకంటి రాజారెడ్డి, నాయకులు మంద నాగరాజు, మద్ది సుదర్శన్, పోతారెడ్డి, సంజీవరెడ్డి, సురేందర్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రితో తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భేటీ



**గోదావరిఖని, (జనంసాక్షి) :** ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్రకుమార్‌తో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్, సహచర కొండా సురేఖ, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, బీసీ ఎమ్మెల్యేలు మర్యాదపూర్వక భేటీ అయ్యారు. రాష్ట్రంలో కుల గణన చేసి అసెంబ్లీలో 42శాతం రిజర్వేషన్లు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపడం జరిగిందని కేంద్ర మంత్రికి వివరించారు. కేంద్రం ఆమోదించి రిజర్వేషన్లు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# సోనియాగాంధీతో మక్కాన్‌సింగ్ భేటీ



**గోదావరిఖని, (జనంసాక్షి) :** తెలంగాణ తల్లి సోనియాగాంధీ, ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గంధీని కలిసిన రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాగూర్ కలిశారు. ఢిల్లీలో సోనియా, ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, సహచర మంత్రి వర్యులు కొండా సురేఖ,బీసీ ఎమ్మెల్యేలతో మర్యాద పూర్వకంగా కలిసిన రామగుండం శాసనసభ్యులు మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్..

## ఉద్యోగాల పేరిట ఘరానా మోసం

**ముత్తారం, ఎప్రిల్ 03(జనంసాక్షి):** విద్యుత్ శాఖలో ఔట్ సోర్స్ ఉద్యోగాలు ఉన్నాయి అని డిగ్రీ చదివిన నిరుద్యోగులు దరఖాస్తు తీసుకోవాలని మాయ మాటలు చెప్పి పలువురుని బురిడి కొట్టించిన నఖిలీ ట్రాన్స్ కో ఎఈ ఉదాంతం మండల కేంద్రంలో గురువారం వెలుగుచూసింది. వివరాల్లో కేళ్తే మండల కేంద్రంలోని ట్రాన్స్ కో కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ పద్దతిలో కంప్యూటర్ ఆపరేటర్గా ఉద్యోగం ఉందని ఓ మండల స్థాయి. అధికారికి సదరు నఖిలీ ట్రాన్స్కో ఏఈ శ్రీనివాస్ రెడ్డిగా పరిచమం చేసుకొని 9491 081590 నుండి పోన్ చేసి చెప్పగా సదరు అధికారి సోషల్ మీడియాలో పోస్టు పెట్టగా అదికాస్త ఒకరు నుండి ఒకరికి దారాలంగా వ్యాపించింది. మండలాని చెందిన 5 గురితో పాటు రామగుండం ప్రాంతానికి చెందిన 4 గురు సదరు వ్యక్తికి పోన్ చేయగా ఉద్యోగం కావాలంటే మొదట 1410 రుపాయలు తను చెప్పిన బ్యాంకు ఖాతాకు బదిలి చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నమ్మబలికాడు. దీంతో ఉద్యోగం వస్తుందని ఆశతో వేరువేరుగా తను చెప్పిన బ్యాంకుకు బదిలి చేశారు. సాయంత్రం అయిన కూడా ఎటువంటి సమాచారం రాకపోవడంతో మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయానికి వచ్చి ఎఈఈ సంతోస్ రెడ్డిని అడుగగా అటువంటి ఉద్యోగ ప్రకటన మేము ఇవ్వలేదని తెలుపడంలో బాధితులు మోసపోయామని గమనించారు. దీనిపై పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కొరుతున్నారు.

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎన్టీపీసీపై చర్యలు తీసుకోండి

◆ కేంద్ర విద్యుత్ శాఖ మంత్రికి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ లేఖ

**గోదావరిఖని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అనుమతులు తీసుకోకుండా పలు నిర్మాణాలు చేపట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎన్టీపీసీ సంస్థపై చర్యలు తీసుకోవాలని, ఆ సంస్థకు అవసరమైన మార్గదర్శకాలను జారీ చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ ను కోరారు. అనుమతి లేకుండా ఎన్టీపీసీ టౌన్ షిప్లోని ఆరు ప్రాంతాలలో చేపట్టిన నిర్మాణాలపై రామగుండం కార్పొరేషన్ రూ.99.28 కోట్ల భారీ ఫెనాల్టీ విధించిన విషయాన్ని లేఖ ద్వారా గురువారం కేంద్ర మంత్రి దృష్టికి ఎంపీ తీసుకెళ్ళారు. మున్సిపల్ నిబంధనలను ఎన్టీపీసీ సంస్థ ఉల్లంఘించడం ఆక్షేపనీయమని, వాటిని గౌరవించకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా చర్యలు తప్పవని ఎంపీ పేర్కొన్నారు. ఎన్టీపీసీ సంస్థ చట్టబద్ధమైన విధానాలను, స్థానిక నిబంధనలను పాటిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందనేది గుర్తించాలని సూచించారు. భవిష్యత్లో అక్రమ నిర్మాణాలను మళ్ళీ చేపట్టకుండా ఎన్టీపీసీ సంస్థ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలకు భారీ ఫెనాల్టీ అంశాన్ని అత్యంత బాధ్యతాయుతంగా తీసుకుని తగిన పరిష్కార చర్యలను చేపట్టాలని, రామగుండం ప్రాంత అభివృద్ధికి సహాకారాన్ని అందించాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ సూచించారు.

## ప్రయాగ్ రాజ్ బాధితునికి ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల విజయ్ కుమార్ కి గత నెల మధ్యప్రదేశ్ లోని ప్రయాగ్ కుంభమేళ సందర్శించుకొని తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నాగేపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల విజయ్ కుమార్ గౌడ్ కి నిరుపేద కుటుంబం అయినందున నాగేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిపి 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఏల్లె రామ్మూర్తి, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కందే పోశం, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు, వేగోలపు అంజయ్య,ఎండి చాంద్ పాషా, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సైదాపూర్ కేరళ పాఠశాలలో గ్రాడ్యువేషన్ డే

**సైదాపూర్ ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** మండలకేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఓపెన్ హౌస్, గ్రాడ్యువేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్ ఈ ఓ కొమ్మేర శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు సర్టిఫికెట్ లను అందించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రానించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ అనగోని తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య, మాజీ సర్పంచ్ కొండా గణేష్, మాజీ ఎంపీటీసీ జంపాల సంతోష్, సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మగాని రాజు, నాయకులు కూతురు విద్వాన్ రెడ్డి, గోపగోని నవీన్ కుమార్, బోనగిరి అనిల్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో తహసిల్దార్కు వినతి

◆ రేషన్ షాపులో ప్రధాని ఫోటో పెట్టాలి: సుభాష్



**పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 03 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దశరథ్ కు గురువారం బీజేవైఎం, బీజేపీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షులు సుభాష్ మాట్లాడుతూ రేషన్ షాపులలో ఇచ్చే కిలో సన్న బియ్యానికి కేంద్ర ప్రభుత్వం 40 రూపాయల చొప్పున చెల్లిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం పది రూపాయలు మాత్రమే చెల్లిస్తుందని తెలిపారు. మండలంలోని అన్ని రేషన్ షాపులలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో కచ్చితంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ్ పటేల్, హన్మండ్లు, అశోక్ పటేల్, తాణాజీ, ప్రేమ్ సింగ్, రాములు, వెంకట్ పంతులు, అశోక్, ధర్మేంద్ర, బాబూలాల్, నాందేవ్, తదితరులు ఉన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి

**రుద్రంగి, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని, సబ్బండ వర్గాల సంక్షేమమే



తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం అని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని రుద్రంగి మండలకేంద్రంలోని రేషన్ దుకాణంలో గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్టంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడం జరిగిందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకానికి సహకరించిన కాంగ్రెస్ ప్రభుత్వనికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, ఆలయ చైర్మన్ కొమిరే శంకర్, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి,ఎర్రం గంగ నరసయ్య,తర్రే మనోహర్,గండి నారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, ఇప్ప మహేష్, పల్లి గంగాధర్, స్వర్గం పరందాము, సూర యాదయ్య,మాడిశెట్టి అవిలాష్, దయ్యాల శ్రీనివాస్,పడాల శ్రీనివాస్,పూదరి మహిపాల్, గండి అశోక్ ,దేవల రవి,నాందడపు శ్రీనివాస్, ఎర్రం అరవింద్,దాసరి గంగారాజం,కోల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుదాం

◆ పాదయాత్రలో దుద్దిల్ల శ్రీను బాబు



**మంథని, (జనంసాక్షి) :** ఏఐసిసి,టిపిసిసి, తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపూ జైభీం జై సంవిధాన్ అభియాన్లో భాగంగా యువ నాయకులు దుద్దిళ్ళ శ్రీను బాబు ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. గురువారం రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర ను ప్రారంభించారు. సుందిళ్ల గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి గ్రామంలో పాదయాత్ర చేపట్టారు. గురువారం సాయంత్రం కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె గ్రామంలో బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర ను శ్రీనుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా దుద్దిళ్ళ శీను బాబు మాట్లాడుతూ.. బిజెపి విధానాలు రాజ్యాంగ మరియు దళిత వ్యతిరేక విధానాలని, 400 సీట్లు వస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తామని అనడంతో పాటు, డా. బిఆర్ అంబేద్కర్ ని పార్లమెంటులో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి కులం పేరుతో మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి విభజన రాజకీయాలు చేస్తుందని, రాజ్యాంగ విలువలను కాలరాస్తుందని శ్రీను బాబు విమర్శించారు. దేశ ప్రజలను కాపాడుకోవడానికి వాడవాడలా తిరుగుతూ ప్రజలకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పిస్తూ రాజ్యాంగ విలువలను తెలియ చేస్తూ చేపట్టిందే జై బాపూ- జై భీం- జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్తో పాటు అధిక సంఖ్యలో ఆయా మండలాల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 11న బార్ అసోసియేషన్ ఎన్నికలు

**హుజురాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** ఈ నెల 11 న హుజురాబాద్ న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో అధ్యక్ష పదవికి యతిపతి అరుణ్ కుమార్ మరియు బండి కళాధర్ లు పోటీలో ఉన్నారు .ప్రధాన కార్యదర్శి పదవికి బండి రమేష్, ఎర్రోళ్ల రమేష్, మరియు కామని సమ్మయ్య పోటీలో ఉన్నారు.కాగా ఉపాధ్యక్షునిగా నూతల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గా పిట్టల రాజేష్, లైబ్రరీ కార్యదర్శిగా సిహెచ్. భాను కిరణ్, కోశాధికారిగా బాగోతం కుమారస్వామి, స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రటరీ గా ఇరుమండ్ల జయపాల్, సీనియర్ ఈసీ మెంబర్ గా బండి రవీందర్, జూనియర్ ఈసి మెంబర్ గా తునికి రవి, లేడీ ఈసీ మెంబర్ గా సి. శిరీష. ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆడ్ హాక్ కమిటీ సభ్యులు నల్ల భూమిరెడ్డి, కంకణాల అమరేందర్ రెడ్డి, సికె. జేమ్స్ మరియు నక్క సత్యనారాయణ గార్లు తెలిపారు.

## బర్ధిపూర్ పెంటాకలాన్ గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్





**బోధన్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు బోధన్ మండలం బర్ధిపూర్, పెంటా కలాన్ గ్రామాలలో జై బాపు...జై భీం...జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం బోధన్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిజామాబాద్, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి సత్యనారాయణ ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది. మతాల మధ్య చిచ్చు పెడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి మోడీ సర్కారు తూట్లు పెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు మతాలకు అతీతంగా భారతదేశ ప్రజలు అందరూ ఒకే గొడుకు కింద వస్తారని, మతాలను రెచ్చగొడుతున్న కేంద్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావ్, బర్ధిపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ముత్త రాములు, పిల్లి నారాయణ, నరేందర్, శ్రీను, సైదులుతో పాటు కాంగ్రెస్ నాయకులు సంజీవ్ రెడ్డి, దొనకంటి రాజారెడ్డి, మంద నాగరాజు, మద్ది సుదర్శన్, పోతా రెడ్డి, మోతిరామ్, సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీలో పాల్గొన్న బీజేపీ నాయకులు



**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట మండలంలోని మర్రిమడ్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వ అన్న యోజన పథకంలో భాగంగా సన్న బియ్యం పంపిణీలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీటీసీ కోనేటి రేణుక మాట్లాడుతూ పంపిణీ చేస్తున్న బియ్యంలో కేంద్రం 4 కేజీలు, తెలంగాణ ప్రభుత్వం తరపున కేవలం 1 కేజీ మాత్రమే ఇస్తోందని. కానీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాత్రం బియ్యం మొత్తాన్ని తామే అందిస్తున్నట్లు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుమ్మరి దిలీప్ కుమార్, రమేష్, బొల్లం శ్రీనివాస్, ఇండ్ల శ్రీనివాస్, నాగరాజు, జెలందర్, బీజేవైఎం నాయకులు ప్రశాంత్, గణేష్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ టాప్

- మాచనపల్లి గ్రామంలో సన్న బియ్యం పథకం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు
- యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు

**జమ్మికుంట, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** జమ్మికుంట మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఉచిత సన్న బియ్యం పథకాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్నబియ్యం పథకాన్ని రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని రేషన్ కార్డు కలిగిన ఒక్క లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందజేస్తామని అన్నారు. పేదల కోసం ఏ ప్రభుత్వం చేయని మంచి పనిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రమే చేశామని అన్నారు. మన దగ్గర పండిన పంటను ఇతర దేశాలకు సైతం



ఎగుమతి చేయడం శుభసూచకమని భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. బీజేపీ ఎంపీ లు ప్రభుత్వం పైన సన్న బియ్యం పంపిణీ గురించి తప్పుడు మాటలు మానుకుని దమ్ముంటే బీజేపీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, మాచనపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల ప్రశాంత్, ఓరుగంటి రవీందర్ రావు, గుడిపాటి సత్యనారాయణ రెడ్డి, ఉమ్మడి సందీప్,కావటి తిరుపతి, జంగం నాగరాజు, బోలవేనా సంపత్, బోలవేనా సారయ్య, పర్లపల్లి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



## బంజారా తాండ వరి ధాన్యం కొనుగోలు నాగిరెడ్డిపేట సొసైటీ పరిధిలోని చేయాలి

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 3 (జనంసాక్షి)** మండలంలోని బంజర తండ గ్రామానికి సంబంధించిన వరి ధాన్యం కొనుగోలును నాగిరెడ్డిపేట గ్రామ సొసైటీ పరిధిలోనే కొనుగోలు చేయాలని కోరుతూ బంజర తండ గ్రామస్తులు స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్కు వినతి పత్రం అందజేశారు. ఎందుకంటే ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లయితే రైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సివస్తుందని తెలిపారు. గత ఎన్నో సంవత్సరాలుగా నాగిరెడ్డిపేట సొసైటీ పరిధిలోనే బంజర తండ గ్రామ వరి ధాన్యాన్ని కొనుగోలు చేశారని ఇప్పుడు కొత్తగా ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తే ఎలా అని అన్నారు. ఐకెపి వారు కొత్త రూల్స్ ప్రవేశ పెడితే మాకు ఇబ్బందులు ఎదురైతాయని, ఐకెపివారు చెప్పిన రూల్స్ మాకు నచ్చుతాయో నచ్చవోనాని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజు,బన్సి, జగపతి,రమేష్,నరేష్ ఉన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

## అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి,ఏప్రిల్ 03(జనంసాక్షి) :** దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 98వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని,నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, సంఘ అధ్యక్షులు మల్లేశం, జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### రోబోటిక్, ఏ ఐ వర్క్ షాప్ లో పాల్గొన్న

# గాయత్రి విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం



**పెద్దపల్లి,ఏప్రిల్ 03(జనంసాక్షి) :** గత 5 రోజులుగా పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో నిర్వహిస్తున్న రోబోటిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి బాట్ లైవ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు గురువారం గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ చేతుల మీదుగా బాట్ లైవ్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ కుమార్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన వర్క్ షాప్ కి అద్భుతంగా స్పందించి వర్క్ షాప్ ని విజయవంతం చేసిన విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తూ, ఏ ఐ సాఫ్ట్ వేర్ పట్ల అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## స్పెషల్ ఇన్సెంటివ్‌లో లోపాలను సవరించాలని వినతి

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** స్పెషల్ ఇన్సెంటివ్‌లో లోపాలను సవరించి కార్మికులందరికి స్పెషల్ ఇన్సెంటివ్‌ని చెల్లించాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ యాజమాన్యాన్ని కోరారు. గురువారం ఓసీపీ-3 ప్రాజెక్టు మేనేజర్ భరత్ కుమార్‌ని కలిసి యజమాన్యం ప్రవేశపెట్టిన 15వందల రూపాయల ఇన్సెంటివ్ 22 మస్టర్లు పూర్తి చేసిన ప్రతి ఉద్యోగికి చెల్లించాలని ఆయన కోరారు. యాజమాన్యం కొంత మంది ఉద్యోగులకు ఎగవేతకు కుట్ర పన్నుతుందని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ప్రాజెక్టులో పని చేసిన ప్రతి ఉద్యోగికి ఇన్సెంటివ్ చెల్లించేలా యాజమాన్యం చొరవ చూపాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో నాయకులు సారంగం, పర్స వినేష్, ఎరుకల శివకుమార్, అజ్మీర కిషోర్, సంతోష్, తదితరలు పాల్గొన్నారు.

# సామాజిక అణిచివేత అంతంకై పోరాడుదాం

## సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 03(జనంసాక్షి) :** గురువారం సుల్తానాబాద్ రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం పూసాల పెద్దమ్మ గుడి వద్ద జరిగింది. ఈ సందర్భంగా సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఇందులో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని రకాల దోపిడీ, అణిచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి, వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారి సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సిఐటియు పనిచేస్తున్నదని, అందులో భాగంగా ఏప్రిల్ 6న కార్మిక ఉద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే వర్ధంతి నుండి ఏప్రిల్ 14 న భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 10న శ్రామిక మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ఉద్యమ నేత విమల రణదీవే జయంతి, ఏప్రిల్ 11న భారతీయ సామాజిక సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించాలని, ఈ క్యాంపెయిన్ సందర్భంగా "సమకాలిన పరిస్థితుల్లో భారత రాజ్యాంగం–అంబేద్కర్–కార్మిక వర్గ కర్తవ్యం" అనే అంశంపై సదస్సులు, సెమినార్లు జిల్లా,పట్టణ,మండల కేంద్రాల్లో నిర్వహించాలని, ఏప్రిల్ 8, 9, 10 తేదీల్లో సామాజిక ఉద్యమ సంఘీభావ నిధిని కార్మికుల్లో, ఉద్యోగుల్లో విరివిగా సేకరించాలని అన్నారు. ఏప్రిల్ 13న జిల్లా కేంద్రాల్లో సామాజిక న్యాయ సాధన బైక్ ర్యాలీలు నిర్వహించాలని, ఏప్రిల్ 14న సిఐటియు అనుబంధ సంఘాలు అన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతిని ఘనంగా జరపాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ ప్రైవేటు కరణ ఆపాలని, కార్పోరేట్, మతోన్మాద విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేస్తూ మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాండ్ర అంజయ్య, నౌన్ల బ్రహ్మచారి, నాయకులు విలాస్. రాము. శీను. కిరణ్. మొండయ్య. ప్రశాంత్. యాకూబ్. రాజు. సుధాకర్ రావు. మహేష్. రాజమౌళి. మల్లేష్. సతీష్. కుమార్. యాకుబ్ . శ్రీకాంత్. ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ డిపార్ట్మెంట్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించండి..

## ఎస్ఈ (సివిల్)కు వినతీపత్రం ఇచ్చిన ఏఐటియుసి నాయకులు..




**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్జీ-వన్ సివిల్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న కార్మికులు తమ సమస్యలు పరిష్కారం కాక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఇ (సివిల్) వరప్రసాద్‌కు సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ నాయకులు గురువారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వినతి పత్రంలో సమస్యలపై ఎస్.ఇ వరప్రసాద్‌కు వివరించి పరిష్కరించాలని కోరారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ-వన్ సివిల్ డిపార్ట్మెంట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ డిపార్ట్మెంట్‌లో ముఖ్యంగా సెక్టార్-వన్‌లో పని చేస్తున్న కార్మికులకు మస్టర్ వేయడానికి, స్టోర్ మెటీరియల్ ఇవ్వడానికి క్లర్కు లేనందున, అక్కడ ఒక క్లర్క్‌ను కేటాయించాలని కోరారు. అదేవిధంగా సెక్టార్-వన్, సెక్టార్-టు పరిధిలోని అన్ని వాటర్ ట్యాంకులను క్లీనింగ్ చేయించాలని, ట్యాంకుల నీటి సామర్థ్యం, క్లీనింగ్ చేసిన తేదీని వ్రాయించగలరని చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. అన్ని ట్యాంకుల వద్ద కరెంటు సౌకర్యం కల్పించాలని, ట్యాంక్‌ల ఆవరణలో పిచ్చి చెట్లను తొలగించి క్లీనింగ్ చేయించాలని, జిడికె 5 ఇంక్లైన్ నుండి వర్క్‌షాప్‌కు వెళ్లే దారిలో యాక్సిడెంట్లు చాలా అవుతున్నందున, స్పీడ్ బ్రేకర్లు వేయించే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని ఆయన అన్నారు. సెక్టార్ వన్ లోని ఇంటెక్ వెల్ పంపు హౌస్ నందు పంపు ఆపరేటర్లను ప్రతి షిఫ్ట్ లో ఇద్దరిని కచ్చితంగా కేటాయించాలని అడగడం జరిగిందని ఆయన అన్నారు. వాల్వు ఆపరేటర్లకు స్పానర్స్ మరియు పిట్టర్లకు టూల్స్ ఇవ్వాలని, కార్మికులకు యూనిఫామ్ మరియు షూస్ ( ఓపెన్ కాస్ట్ షూస్) ఇవ్వాలని కోరడం జరిగిందని ఆయన అన్నారు. సెక్టార్ టు ఫిల్టర్ బెడ్ నందు వాటర్ లెవెల్ మీటర్ ఏర్పాటు చేయాలని, ఏరియా హాస్పిటల్ యందు పంపు షెడ్ మరియు వాటర్ ట్యాంక్ రిపేర్ చేయించాలని, ఆర్.సి.ఓ.ఎ క్లబ్ ట్యాంకు, డిగ్రీ కళాశాల వద్ద ఉన్న ట్యాంకు మెయిన్ వాల్స్ లీకేజీ అవుతున్నందున, ట్యాంకు ఓవర్ ఫ్లో అవుతుందని, మెయిన్ వాల్స్ మార్చాలని తదితర సమస్యల ను పరిష్కరించాలని సివిల్ డిపార్ట్మెంట్ అధికారులను జరిగిన సమావేశంలో కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు బిట్టి వెంకటేశ్వర్లు, అటికేటి రాజు, సివిల్ డిపార్ట్మెంట్ వర్క్‌మెన్ కమిటీ సభ్యులు బి.ఆర్.కె.రెడ్డి, బొల్లి శ్రీనివాస్, తోట మల్లేష్, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధవహించాలి

## మండల వైద్యాధికారిణి సారియా అంజుం

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 03,(జనంసాక్షి):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గల బిసి హాస్టల్ విద్యార్థులకు గురువారం మండల వైద్యాధికారిణి డాక్టర్ సారియా అంజుం ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో 30 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి సారియా అంజుం మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. వేసవికాలం ప్రారంభమైనందున విద్యార్థులు రోజు కనీసం 2 లీటర్ల నీటిని త్రాగాలన్నారు. ఎండలో ఎక్కువగా తిరుగవద్దని విద్యార్థులకు సూచించారు. ఈ వైద్య శిభిరంలో ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# ఒలంపియాడ్‌లో సత్తాచాటిన శ్రీచైతన్య విద్యార్థులు..




**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆర్ఎఫ్‌సిఎల్ టౌన్షిప్‌లోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఐఎన్‌టిఎస్ఓ లెవెల్-2 పరీక్షకు మొత్తం 101 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఇందులో ఎంటిఎస్ఓ 29 మంది, ఎన్‌టిఎస్ఓ 10మంది, జిటిఎస్ఓ 19 మంది, ఈటిఎస్ఓ 31 మంది, ఏటిఎస్ఓ 11మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఇందులో గ్రాండ్ ప్రైస్ సృష్టిభద్ర, రెండవ బహుమతి దర్శిల్, మూడో బహుమతులు ఆధ్యాహుతి, కళ్యాణ్ వసంత్, నాలుగవ బహుమతి మనస్వి, సంకీర్తన, నాగరిషత్, ఐదవ బహుమతి అద్వితీయ సాధించగా ప్రైమరీ విభాగంలో త్రుష్ణ మొదటి బహుమతి జిటిఎస్ఓ సుదాన్ను తృతీయ బహుమతి జీటిఎస్ఓ, శృహన్ పటేల్ ద్వితీయ బహుమతి ఎస్‌టిఎస్ఓ విభాగం, నక్ష్ ఐదవ బహుమతి ఎస్‌టిఎస్ఓ విభాగంలో సాధించారు. అద్భుత ప్రతిభ కనబరిచినందుకుగాను ప్రిన్సిపల్ రవి,డీన్ రమేష్, ఏఓ నరేంద్రకుమార్, సి-బ్యాచ్ బాధ్యులు ప్రశాంతి, రాజ్‌కుమార్, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.



# డాక్టర్ వెంకటేశ్వర్లుకు కళా సంఘాల సంతాపం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ప్రముఖ హోమియో వైద్యులు, నటులు, గోదావరి కళా సంఘాల సమాఖ్య మాజీ అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వర్లుకు గురువారం సింగరేణి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం స్ఫూర్తి భవన్‌లో గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో కళాకారులు సంతాప సభను ఏర్పాటు చేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ముందుగా డాక్టర్ వెంకటేశ్వర్లు మృతికి చింతిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. డాక్టర్ వెంకటేశ్వర్లు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఎంతోమందికి హోమియో వైద్యం అందించినారని, లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా కూడా పనిచేసి ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించినారని కళాకారులు అభిప్రాయపడినారు. చిన్నతనం నుండే నటనలో ప్రావీణ్యం ఉన్నటువంటి వెంకటేశ్వర్లు నవోదయ మిత్ర కళామండలిలో చేరి దామర శంకర్ శిష్యరికంలో ఎన్నో నాటికలలో నటించినాడని, గోదావరి కళా సంఘాల సమాఖ్యకు అధ్యక్షునిగా కూడా పనిచేసి కార్యక్రమాలు నిర్వహించినాడని కళాకారులు వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కళా సంఘాల అధ్యక్షులు కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమాఖ్య సలహాదారులు కాశిపాక రాజమౌళి, ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గద్దల శశిభూషణ్, రేణిగుంట్ల రాజమౌళి, అట్ల జగ్గయ్య, నూకల మొండి, సలిగంటి సంపత్, మేకప్ అంజన్న, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా స్ఫూర్తితో ఆడాలి..

## కార్మిక సంఘాల నాయకులు కౌశిక హరి..

**రామగుండం, జనంసాక్షి :**
క్రీడాకారులు ఎల్లప్పుడు క్రీడా స్ఫూర్తితో ఆడుతు విజయాలు సాధించాలని బీఆర్ఎస్. కేషోరామ్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు కౌశిక హరి అన్నారు. అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన బండి ప్రసాద్ గౌడ్ అనే సింగరేణి ఉద్యోగి. కొలిండియా క్రీడాకారుడు ఇటీవల రామగుండం మండలం లోని మాల్యాల పల్లి వద్ద మట్టి లారీ డీకొని అకాల మరణం పొందిన నేపథ్యంలో. రామగుండం పట్టణంలోని జెన్ కో మైదాణంలో. అయన జ్ఞపకార్థం స్నేహితులు రామగుండం ప్రీమియర్ లీగ్ పేరిట ఏర్పాటు చేసిన. స్మారక క్రికెట్ పోటీలకు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించిన అనంతరం క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. బండి ప్రసాద్ గౌడ్ బౌతికంగా మన మధ్య లేక పోయినా అయనను స్మరించుకుంటు క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయటం పట్ల నిర్వాహకులను అభినందిస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అఫ్రీన్ ఫాతిమ సలీం భేగ్. జెన్ కో సివిల్ ఈ ఈ సూర్య నారాయణ రెడ్డి. శివరాత్రి గంగాధర్. దొండపాటి మహేందర్ రెడ్డి. శ్రీనివాస్ గౌడ్. కొలిపాక మనోహర్ రెడ్డి. నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# ఒంటరి మహిళకు బియ్యం పంపిణీ..

**రామగుండం, జనంసాక్షి :** అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రామగుండం మండలం లింగాపూర్‌లో నివసిస్తున్న నిరుపేద ఒంటరి మహిళ మోతుకూరి శ్యామలకు 25కిలో రైస్ బ్యాగ్,సుమారు రూ.2500 విలువైన కిరాణా సరుకులు అందించారు. ఈ సేవా కార్యక్రమం అమ్మ పరివార్ దాత అఖిలేష్ ఆర్థిక సహకారంతో నిర్వహించారు. అదే విధంగా, ప్రతి నెలా క్రమంగా ఈ సహాయం అందించనున్నట్లు అమ్మ పరివార్ నిర్వాహకులు తెలిపారు. మోతుకూరి శ్యామల భర్త మరణించగా, ఆమె ఇద్దరు పిల్లలతో కూలిపని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న అమ్మ పరివార్ నిర్వాహకులు నాగరాజు, టీమ్ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ పరివార్ నిర్వాహకులు నాగరాజు, ఎండి మసూద్, కరణ్, పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఘనంగా సామూహిక హెూమాలు..

గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక మార్కండేయ కాలనీలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజు గురవారం రేణుక ఎల్లమ్మ, జమదగ్ని మహర్షి, ఉత్సవ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో బాగంగా సామూహిక హెూమాలను ఆలయ ప్రతిష్టాపనా చార్యులు దుద్దిల్ల మనోహర అవధాని, వేదబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని గౌడ కులస్తులు పెద్దఎత్తున హాజరై పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. కార్యక్రమ అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటి ఆద్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారు. నేడు(శుక్రవారం) రేణుకా మాత పరివార దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన విజయవంతం చేయండి. ఈ కార్యక్రమంలో మెరుగు హనుమంతుగౌడ్, బాలసాని స్వామి గౌడ్, వంగ శ్రీనివాసుగౌడ్, బాలసాని కొమురయ్య గౌడ్, కోట రవిగౌడ్, మోడెం సురేందర్‌గౌడ్, బెందే నాగభూషణంగౌడ్ నేరెళ్ల భీమయ్యగౌడ్, పొన్నం అంజయ్యగౌడ్, పైడిపల్లి రామ్మూర్తి, పొన్నం విజయ్‌కుమార్‌గౌడ్, పొన్నం విద్య-లక్ష్మన్‌గౌడ్, బండి రమేష్, మూల అశోక్‌గౌడ్, మచిడి రాజుగౌడ్, ఐర్నేని యాదగిరి గౌడ్, నాగుల రమేష్, గుర్రం గోపి, మంద రమేష్‌గౌడ్, మాచిడి మహేందర్‌గౌడ్, గున్నాల శ్రీదర్ గౌడ్ పాల్గొన్నారు.